# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం 01 సెప్టెంబర్ 2025 పేజీలు : 12




2

వైభవంగా సిద్ది ,బుద్ధి సహిత వినాయక కళ్యాణోత్సవం.

## నేడు డబుల్ బెడ్ రూమ్ బాధితుల కలెక్టరేట్ ముట్టడి

**ఖానాపూర్ ఆగస్టు 31 (ప్రజా జ్యోతి )**

ఖానాపూర్ పట్టణంలోని పంచముఖ హనుమాన్ కొమరం భీం చౌరస్తాలో నిర్మించిన నిరుపేదల డబుల్ బెడ్ రూమ్



లలో అర్హులకు కాకుండా అవినీతి అక్రమాలకు పాల్పడి అప్పటి వివిధ పార్టీల నాయకులు డబ్బులు తీసుకొని ఉన్న వాళ్లకే కేటాయించిన దానిపట్ల నేడు సోమవారం నిర్మల్ జిల్లా కలెక్టర్ ముట్టడిస్తున్నట్లు పిలుపునిచ్చారు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాని అర్హులైన నిరుపేదలకు అండగా వామపక్ష పార్టీలు లతో పాటు బాధితులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు ముట్టడి చేస్తున్నారు ఈ మేరకు ఎం సి పి ఐ యు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రజాపంతా బీసీపీ మాస్ లైన్ నాయకులు కార్యకర్తలు బాధితులు కలిసి ముట్టడించనున్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇల్లు రాని అర్హులైన నిరుపేదలంతా ఇదివరలో ధర్నా లలో రాస్తారోకోల్లో పాల్గొన్న వారంతా కదలి రావాలని పలు పార్టీల నాయకులు కోరారు

## క్రియాశీలక సభ్యునికి 5 లక్షలు ఆర్థిక సహాయం అందించిన జన సేనాని పవన్ కళ్యాణ్

**కడెం,ఆగస్టు 31(ప్రజా జ్యోతి):**

కడెం మండల కేంద్రానికి చెంది న ఒక క్రియాశీలక సభ్యునికి జనసేనని పవన్ కళ్యాణ్ రూ 5 లక్షల ఆర్థిక సహాయం చెక్కు రూపంలో అందజేశారు. కడెం కు చెందిన నాగుల లక్ష్మి నర సింహ స్వామి(48) రోజువారి రిత్యా కడెం ప్రాజెక్టులో చేపలు పట్టేవాడు. అయితే కొద్ది రోజు ల క్రితం చేపలు పట్టడానికి వె ళ్లి ప్రాజెక్టులో విసిరిన వల కాళ్ల కు చుట్టుకొని తీవ్ర ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య రేవ తి గత కొంతకాలం ముందే చ నిపోయింది. నాగుల లక్ష్మి నా రాయణ స్వామికి ఇద్దరు కు మారులు,ఒక కూతురు ఉంది. ఈ విషయాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనసేన పార్టీ ఇంచార్జి సైదుల శ్రీనివాస్ కి తెలియజేశారు. శ్రీనివాస్ తన వంతుగా పదివేల రూపాయ లు బాదిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించా డు. అంతటితో ఆగకుండా జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి శంకర్ దృష్టికి తీసుకువెల్లారు. దీనికి చాలించి ఆదివారం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి ప వన్ కళ్యాణ్ చేతుల మీదుగా లక్ష్మీనారాయణ స్వామి కి చెం దిన ఐదు లక్షల ఇన్సూరెన్స్ కు సంబంధించిన ఆర్థిక సహాయం చెక్కును సేనాని లక్ష్మీనారాయ ణ స్వామి కుటుంబ సభ్యుల కు అందించారు. ఈ సందర్భం గా పవన్ కళ్యాణ్ వీరి కుటుం బానికి పార్టీ పరంగా ఎల్లవేళ లా అండగా ఉంటామని తెలి పారు.



## 15 క్వింటాల్ల నకిలీ డిటర్జెంట్ స్వాధీనం

**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**
**మహారాష్ట్ర తరలిస్తుండగా పట్టుబడిన నకిలీ డిటర్జెంట్**
**ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ లో నలుగురిపై కేసు**
**ముగ్గురి అరెస్టు-ఒకరు పరార్**
**స్వాధీనం చేసుకున్న డిటర్జెంట్**
**బహిరంగ మార్కెట్లో విలువ లక్ష రూపాయల పైచిలుకు**
**వివరాలను వెల్లడించిన ఆది లాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**

2 లో..




## సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ , హెచ్ఎంఎస్ గౌరవాధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా కవిత ఎన్నిక



వార్త 2లో

## పిఎం మన్‌కి బాత్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ జి నగేష్

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 31, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు గోడం నగేష్ ప్రధాని నరేం ద్ర మోడీ ఆదివారం నిర్వహిం చిన మన్ కి బాత్ కార్యక్రమం లో పాల్గొన్నారు. భీమ్ పూర్ మండలం కామటీ వాడ గ్రా మంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటి పల్లి గంగాధర్ (రాజు) నివాసంలో కార్యకర్తల తో కలసి ఎంపీ పాల్గొన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమం ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వలంకొండ సత్యనారాయణ గౌడ్, జిల్లా నాయకులు చంద్రకాంత్, వా మన్ గిత్తే తో పాటు భీమ్ పూ ర్ మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.



# వైభవంగా సిద్ది ,బుద్ది సహిత వినాయక కళ్యాణోత్సవం

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 31 ,( ప్రజాజ్యోతి ).

నిర్మల్ జిల్లా కేంద్రంలో బ్రాహ్మణ సేవా సంఘ ఆధ్వర్యంలో సిద్ధిబుద్ధి సహిత వినాయక కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ కు చెందిన బ్రాహ్మణ కుటుంబాలు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకుని అనుగ్రహం



పొందారు. ఈ కళ్యాణోత్సవం బ్రాహ్మణ యువజన సంఘం సభ్యులైన ఓరుగంటి గౌతమ్ శాస్త్రి ఓరుగంటి చంద్రశేఖర్ శాస్త్రి లచే సంప్రదాయబద్ధంగా వేదమంత్రాలతో కళ్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణమాసంతం భక్తులు ఆద్యాత్మికంగా



మైమరచిపోయి కళ్యాణాన్ని తిలకించారు. పండితులు గౌతమ్ ,చంద్రశేఖర్ లు మాట్లాడుతూ ప్రతిసంవత్సరం బ్రాహ్మణసమూహంతో వినాయక కళ్యాణం నిర్వహించటం పూర్వజన్మ సుకృతమని తెలిపారు. ఈ నవరాత్రులలో ప్రతిరోజు ఒక్కొక్క కార్యక్రమం నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కళ్యాణోత్సవ కార్యక్రమంలో చిట్టిమళ్ళ శ్రీనివాస్ దంపతులు యాజమాన్యంగా వ్యవహరించి వచ్చిన భక్తులందరికి అన్నప్రసాదాన్ని అందించారు. అలాగే ఈ కార్యక్రమంలో బ్రాహ్మణోత్తములైన ఓరుగంటి గుణవంత్ రావు ,ఓరుగంటి పురుషోత్తం రావు ,మంగళంపల్లి దత్తాత్రేయ ,సిర్గ రఘు ,సిర్ష హిమకర్ ,సాయి దేశ్ పాండె.ఓరిగంటి ప్రశాంత్ తో పాటు పలు బ్రాహ్మణ కుటుంబాలు పాల్గొన్నాయి.

# 15 క్వింటాల్ల నకిలీ డిటర్జెంట్ స్వాధీనం

ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి

మహారాష్ట్ర తరలిస్తుండగా పట్టుబడిన నకిలీ డిటర్జెంట్

ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ లో నలుగురిపై కేసు

ముగ్గురి అరెస్టు-ఒకరు పరార్

స్వాధీనం చేసుకున్న డిటర్జెంట్ బహిరంగ మార్కెట్లో విలువ లక్ష రూపాయల పైచిలుకు

వివరాలను వెల్లడించిన ఆది లాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 31, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ నుండి మహా రా ష్ట్ర కు తరలిస్తుండగా నకిలీ డిటర్జెంట్ ను ఆదిలాబాద్ పో లీసులు దాడి చేసి పట్టుకున్నా రు. నకిలీ డిటర్జెంట్ తరలిస్తు న్న మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా చంద్రాపూర్ కు చెందిన శివాజీ ఎన్ జవాలే (40), రా మారావు, వన్కంటి ఇంగాలే (40), ఆదిలాబాద్ లోని రాణి సత్తి జీ రోడ్ కు చెందిన రూపేష్ అగర్వాల్ (36), అమరావతికి చెందిన అప్సక్ సలత్ లపై కే సు నమోదు చేసినట్లు ఆదిలా బాద్ డి ఎస్పి ఎల్. జీవన్ రెడ్డి వెల్లడించారు.వివరాలు ఇలా ఉన్నాయి ఆదిలాబాద్ పట్టణానికి చెంది న రూపేష్ అగర్వాల్ అనే వ్యక్తి అమరావతి నుండి నకిలీ గడి డిటర్జెంట్ ను



తీసుకువచ్చి ఆ దిలాబాద్ మహారాష్ట్రలోని జివితి ప్రాంతానికి చెందిన వ్యా పారులకు అమ్మే క్రమంలో ఆది లాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని తామ్సి బ స్టాండ్ ప్రాంతం లో విశ్వసనీ య సమాచారం మేరకు ఆది లాబాద్ టూ టౌన్ ఎస్సై విష్ణు ప్రకాష్ సిబ్బంది బొలెరో వాహ నం లో 60 బ్యాగులలో దాదా పు 15 క్వింటల్లా నకిలీ డిట ర్జెంట్ ఒక కిలో ప్యాకెట్లను తర లిస్తుండగా పట్టుకోవడం జరి గిందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి వెల్లడించారు. ఆదిలాబాద్ పట్టణంలో ఎలాం టి నకిలీ వాటిని చలామణిలో ఉన్న తగిన సమాచారాన్ని పో లీసు వ్యవస్థకు అందజేయాల ని వారిపై కఠిన చర్యలు తీసు కోబడతాయని హెచ్చరించా రు. కేసు నమోదైన నలుగురి లో ముగ్గురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. నాల్గవ నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో టూ టౌ న్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు, ఎస్సై విష్ణు ప్రకాష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ , హెచ్ఎంఎస్ గౌరవాధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా కవిత ఎన్నిక

మంచిర్యాల, 31,ఆగస్టు ( ప్రజాజ్యోతి ):

సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ , ( హెచ్ఎంఎస్ )గౌరవ అధ్యక్షురాలిగా ఎమ్మెల్సి కవిత ను ఆదివారం యూనియన్ సమావేశం లో ఎన్నుకున్నారు.

మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లో రెండు రోజుల నుంచి జరుగుతున్న హెచ్ఎంఎస్ ద్వైపాక్షిక 26వ రాష్ట్ర మహాసభల రెండవ రోజైన ప్రతినిధుల సమావేశం లో కవిత ను ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి ఎన్నుకున్నారు.ప్రస్తుతం కవిత అమెరికా పర్యటన లో ఉన్నారు. ఈ విషయం ను ఆమెకు యూనియన్ ద్వారా తెలియపర్చారు. కవిత మరో యూనియన్ కు నాయకురాలు కావడం తో ఇక బిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం తో పూర్తిగా దూరమైనట్లే నని భావించవచ్చు.

# గుబిడీ లో ఘణంగా గణేష్ నిమజ్జనం

ఆదిలాబాద్ రూరల్, ఆగష్టు 31, (ప్రజా జ్యోతి)

భీంపూర్ మండలంలోని గుబి డి గ్రామంలో ఆదివారం గణేష్ నిమజ్జనోత్సవం ఘనంగా జరి గింది. భజరంగ్ దళ సేన యూ త్ గుబిడి ఆధ్వర్యంలో ఈ ని మజ్జనం ఘనంగా జరిగింది. భక్తీ శ్రద్ధలతో పూజ కార్యక్రమా లు నిర్వహించి ప్రత్యేక అన్నదా న కార్యక్రమాలు నిర్వహించా రు.అనంతరం గ్రామంలో శోభ యాత్ర నిర్వహించారు. గ్రామ సమీపంలో ఉన్న చెరువు లో గణనాథుని నిమజ్జనం చేశా రు. బీంపూర్ మండలంలోని గుబిడి గ్రామంలో అంగరంగ



వై భవంగా బాజాభజంత్రీల మ ధ్య యువతి యువకుల నృ త్యాలతో పొద్దున నుండి సా యంకాలమువరకు శోభా యా త్ర, అన్నదాన కార్యక్రమం ని ర్వహిచారు.

# భగవంతుని సేవ ఆనందం ఆలయ కైంకర్యాలు తప్పవద్దు

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 31 ,( ప్రజాజ్యోతి ).

జీవితంలో భగవంతునికి సేవ చేసే మహాద్భాగ్యం కలిగినందుకు ఆనందంగా వుందని దేవరకోట ఆలయ అర్చకులు జగన్నాథచార్యులు అన్నారు.సుదీర్ఘ కాలం దేవస్థానంలో అర్చకులుగా సేవలందించిన ఆయన ఆదివారం ఉద్యోగ విరమణ చేశారు .ఆలయ కమిటీ భక్తబృంధం ఆచార్య దంపతులను ఘనంగా సన్మానించారు.మొదట ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ శిరిషినగల్ స్వామి వారి శేష వస్త్రం సమర్పించి వేద ఆశీర్వచనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతకాలం సేవ చేసే శక్తి స్వామి యే ప్రసాదించారని అన్నారు. విశ్వాసంతో ఆలయానికి వచ్చే భక్తులకు అర్చకులు సంతృప్తి కలిగేలా వ్యవహరించాలన్నారు. దైవభక్తితో ప్రశాంతత మానసికోల్లాసం కలగడమే కాకుండా దేనినైన సాధించే ఆత్మవిశ్వాసం సొంతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొండ శ్రీ నివాస్ తో పాటు కమీటీ సభ్యులు ,శ్రీ వైష్ణవ సభ్యులు ,భక్తులు పాల్గొన్నారు.



# పేద, శ్రామిక వర్గాల పెన్నిధి అన్నా భావు సాఠె

## అన్న భావు అడుగుజాడలో నడవాలి

**నార్నూర్ ఆగస్టు 31(ప్రజా జ్యోతి)**

తన కవితలతో సామాన్యుల హక్కుల కొరకు పాలకుల జీవిను ప్రశ్నించిన డా.అన్నా భావు సాఠె లి పేద శ్రామిక వర్గాల పెన్నిధి అని లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గజానంద్ నాయక్ అన్నారు. అన్నా భావు సాఠె 105వ జయంతిని నార్నూర్ మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. జెండా ఆవిష్కరణ చేసి ఆయన విగ్రహానికి పూల మాలతో శ్రద్ధాంజలి ఘటించారు. గ్రామ పెద్దలను శాలువతో సత్కరించారు. అనంతరం లిగజానంద్ నాయక్ మాట్లాడుతూ డా.సాఠె తన రచనలతో సమాజంలో అవగాహన కల్పించుటకు కృషి చేశారని కొనియాడారు. సమాజ చైతన్యం కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు. దేశ విదేశాల్లో పేరు సంపాదించారని అన్నారు. రష్యాతో పాటు పలు దేశాల్లో ఆయన రచనలను గుర్తించి విగ్రహాలు నెలకొల్పారని గుర్తు చేశారు. సాఠె కోరుకున్న చైతన్య సమాజ నిర్మాణం కొరకు కృషి చేద్దామని కోరారు. కార్యక్రమంలో లిసీఐ ప్రభాకర్, బీజేపీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జ్ఞానోబా పుష్కర్, బ్రీజులాల్, బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డి నాయక్, ఫాక్స్ ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ, అన్నా



భావు సాఠె కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింగ్ మొరే, యశ్వంత్ రావ్ చౌహన్, మాడావి మాన్కు, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వసంత్ ఆడే, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాసీం, బీజేపీ మండల అధ్యక్షుడు బిక్కు రాథోడ్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రకాష్, జాదవ్ కైలాష్, సుభాష్, చంద్రశేఖర్ లోఖండే, అన్నా భావు సాఠె కమిటీ మండల అధ్యక్షుడు,దళిత రత్న కోర్రల మహేందర్, దిగంబర్ గాయక్వాడ్, రాము జీవాలే, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఫెరోజ్ ఖాన్, రాజ్ పంగే గణేష్,తరుడే వసంత్, జిల్లపల్లి రమేష్, భానుదాస్ వాగ్మారే,గుంజ చిన్నయ, కాశినాథ్, బరకుంబే రాజు సునీల్, చంద్రకాంత్, పోతావలె సాయి,గిరి, ఆకాష్, సతీష్, అవినాష్, సూర్యావంశీ సాయి, కాంబ్లె రవీందర్, దేవిదాస్ మరియు గ్రామస్థులు యువకులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని శిక్షించాలి



**ఆదిలాబాద్ టౌన్. ఆగస్టు 31 ప్రజాజ్యోతి**

ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండల కేంద్రంలో ఆదివారం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు లోక కరుణాకర్ రెడ్డి బీజేపీ మండలంకార్యకర్తలు తో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. రాహుల్ గాంధీ చిత్రపటాన్ని పట్టుకొని అంతర్రాష్ట్ర రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో ఓ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వారు ఖండించారు. మాతృదేవోభవ, పితృదేవోభవ అని భావించే దేశంలో రాహుల్ గాం ధీ స్త్రీలను గౌరవించకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాహుల్ గాంధీని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జైనథ్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# తల్లి తోట ఇందిరా భీమేశ్వర్ పదవి విరమణ కార్యక్రమంలో జనని ఫౌండేషన్ తరపున పారిశుద్ధ కార్మికులకు కొత్త బట్టలు అందజేత

**చైర్మన్ తోట సుమిత్ ఖానాపూర్ ఆగస్టు 31( ప్రజా జ్యోతి )**

ఖానాపూర్ లో ఆదివారం తన తల్లి తోట ఇందిరా భీమేశ్వరులు పదవి విరమణ కార్యక్రమం స్థానిక ఏం కే ఫంక్షన్ హాల్ లో జరిగింది వైద్య వృత్తిలో పనిచేసిన ఇందిరా సేవలను పలువులు కొనియాడారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ పాల్గొన్నారు అయితే ఇందిరా భీమేశ్వరరావు



తనయుడు తోట సుమిత్ జనని ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేస్తూన్నా ధరిమిల తన తల్లి ఫంక్షన్లో సైతం జనం ఫౌండేషన్ తరపున ఖానాపూర్ పట్టణ మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు కొత్త బట్టలను అందజేశారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# రక్షకదల్ గణపతి ఉత్సవంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ దంపతులు



**ఖానాపూర్ ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)**

ఖానాపూర్ పట్టణం విద్యానగర్ కాలనీలోని రక్షక్ దళ్ గణేష్ నిమజ్జనం సందర్భంగా ఆదివారం మండపంలో జరిగిన ఉత్తర పూజ కార్యక్రమంలో స్వామివారిని దర్శించుకున్న ఖానాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజు రా సత్యం దంపతులు ప్రత్యేక పూజ అనంతరం గణేష్ మండలి సభ్యుల ఆధ్వర్యంలో దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రక్షక్ దళ్ యూత్ సభ్యులు మణికంఠ మని చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 31,( ప్రజాజ్యోతి ).**

నిర్మల్ పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక మండపాలలో భక్తిశ్రద్ధలతో వినాయక పూజలు జరుపుతున్నారు. స్థానిక ప్రియదర్శిని నగర్ దక్షిణ వీధి లయన్స్ క్లబ్ లో ప్రతిరోజు ఉదయం సాయంత్రం మహిళలు కుంకుమ పూజలతో వినాయకుని అర్చిస్తున్నారు.అలాగే ప్రియదర్శిని నగర్ కాలనీలో వేద పండితులు ఆచార్య కళ్యాణ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు మహిళలు లలితా సహస్ర పారాయణాలు చేస్తూ కుంకుమ పూజలను చేస్తున్నారు.వినాయకునికు ఇష్టమైన బిల్వపత్రాలు గరిక పారిజాతం పుష్పాలతో వినాయకుడికి అష్టోత్తర శతనామ పూజ చేస్తున్నారు. వినాయకునికి వివిధ రకాలైన నైవేద్యాలను సమర్పిస్తూ భక్తిని చాటుకుంటున్నారు. కాలనీలో మంగళవారం రోజున ఉదయం గణపతి హవనం సాయంత్రం కుంకుమార్చన కార్యక్రమం జరుపుతున్నామని ప్రియదర్శిని నగర్ వినాయక మండలి నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో వచ్చి పూజల్లో పాల్గొని వినాయకుని కృపకు పాత్రులు కావలసిందిగా వారు కోరారు.



# గణేష్ మండపాలను సందర్శిం చిన ఎంపి జి నగేష్

**ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 31, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పూత్లీబవుడి గణేష్ మండపం సర్వజన గణేష్ మండల్ గణ నాథులను ఆదివారం ఆదిలా బాద్ పార్లమెంట్ సభ్యులు జీ. నగేష్ సందర్శించి ఘణ నాథు లను దర్శించుకున్నారు. ఈ సందర్భం గా ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీ తో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటి పల్లి రా జు, రైల్వే బోర్డు మాజి డైరెక్టర్ జి.వి రమణ, కనపర్తి చంద్ర కాంత్, మిట్కరి రాజేష్, అడ్వ కేట్ పెట్టం రాములు, బిజెపి సీ నియర్ నాయకులు వామన్ గి త్తె, ఆయా గణేష్ మండపాల కమిటీ నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణేష్ నిమజ్జనం







**బజార్హత్నూర్ ప్రజా జ్యోతి 31 ఆగస్టు**

బజార్హత్నూర్ మండల కేంద్రంలో ఐదు రోజులపాటు విశేష పూజలందుకున్న గణనాధులను ఆదివారం భక్తులు నిమజ్జనం చేశారు. ముందుగా పూజలు నిర్వహించి వాహనాల్లో వినాయకులను ఊరేగింపుగా తరలిస్తూ యువకులు రంగులు చల్లుకుంటూ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య మినీ సౌండ్ సిస్టంతో నిమజ్జనం చేశారు. మరికొన్ని :" బజార్హత్నూర్ మండలంలోని జాతర్ల. దేగామ గ్రామంలో సర్పంచ్ కూడా. గోకుండా గ్రామాల్లో ఐదు రోజుల గణనాధులను ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి. అన్నదాన కార్యక్రమం అనంతరం మహిళలు యువకులు పిల్లలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ పాటలు పాడుకుంటూ గణనాథులను ఊరేగింపుతో నిమజ్జనం చేశారు.

# వరసిద్ధి వినాయక గణనాథుని నిమజ్జనోత్సవం.





**ఆదిలాబాద్ టౌన్. ఆగష్టు 31 ప్రజాజ్యోతి**

ఆదిలాబాద్ పట్టణ%శీ% రవీంద్రనగర్ లో ఐదు రోజులపాటు విశిష్ట పూజలు అందుకున్న శ్రీ వరసిద్ధి వినాయక గణేష్ మండల్ నిమజ్జనోత్సవన్ని ఆదివారం సాయంత్రం పిల్లలు చాలా ఆనందం తో ఘనంగా నిర్వహించారు. పిల్లలు భక్తిశ్రద్ధలతో గణనాథుని పూజించి, ఆర్తినిచ్చి, ధూప నైవేద్యాలతో కొలిచారు. పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు. శోభాయాత్రలో సంతోషంతో చిన్నారులు డీజే చప్పుడుల మధ్య నృత్యాన్ని చేశారు. ఛాందా వాగులో గణపతి ముప్పా మోరియా అంటు శబ్దాలతో గణనాథుని నిమజ్జనం చేశారు. శోభాయాత్రలో పిల్లలు ఆనందంతో తేలాడారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో హాసిని, రిశీక, వేదాన్స్, నాగధ్రువీక, శ్రీహిత, అంజలీ, పాల్గొన్నారు.

# నరేంద్ర మోదీ కి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని బీజేపీ డిమాండ్

**సోన్, ఆగష్టు 31,(ప్రజా జ్యోతి)**

ఒక్క పేద తల్లి కుమారుడు 11 ఏండ్లుగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక మోదీ మాతృమూర్తి పై దూషణలు చేయడం సిగ్గుచేటు - రాచకొండ సాగర్బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు ,బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు రతీష్ రాథోడ్ ఆదేశాల మేరకు ఆది వారం రోజున సోన్ మండల కేంద్రంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాతృమూర్తి పై కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బీజేపీ సోన్ మండల అధ్యక్షులు మార గంగారెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టగా,బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాచకొండ సాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ యువరాజు ఇటలీ రాజు మన దేశ ప్రధాని



నరేంద్ర మోడీ తల్లిని అసభ్య పదజాలంతో మాట్లాడిన రాహుల్ గాంధీ పైన క్రిమినల్ కేసుల నమోదు చేయాలని అలాగే వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం.లేనిపక్షంలో తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు ఈ దేశంలో ఎక్కడ తిరగనివ్వం అలాగే రానున్న ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం దేశ ప్రజలు చేస్తారని హెచ్చరిస్తున్నాం.బీహార్ ఎన్నికలలో గెలిచే సత్తా లేక తీవ్రమైన ఆరోపణలు అసభ్య పదజాలంతో రాహుల్ గాంధీ ప్రచారం నిర్వహిస్తున్నారు. కాబట్టి వెంటనే అతని పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు జిల్లా కౌన్సిల్ మెంబర్ ముత్కపెల్లి నరేష్ ,మండల ప్రధాన కార్యదర్శి మామిడాల మండల కార్యదర్శి మేకల మల్లేష్, ఎస్సీ మోర్చా సాగర్, సోన్ మండల సోషల్ మీడియా కన్వీనర్ ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ రాజేశ్వర్, దాసరి శ్రీనివాస్,రాము,గడ్డం నర్సయ్య,మండల ఉప అధ్యక్షులు పేసరి గణేష్ ,మాజీ ఉపసర్పంచ్ దొడ్ల రాము, రవి,డాక్టర్ రాజు,అమృత, ముత్తన్న, బూత్ అధ్యక్షులు రాజు, వెంకట నాయకులు కార్యకర్తలు పాల్గొన్నరు

# దోబీకాలనీ గణేష్ మండల్ సందర్శించిన జిల్లా ఏస్పి

**మావల ఆగష్టు 31 (ప్రజ్యా జ్యోతి ).**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని దోబీకాలనీ భజరంగ్ గణేష్ మండల్ ను జిల్లా ఏస్పీ అఖిల్ మహాజన్ ఆదివారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భం గా గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. ఎస్పీ తో పాటు డిఏ స్పీ. జీవన్ రెడ్డి, హిందూ ఉత్స వ కమిటీ అధ్యక్షులు హనుమ న్ లు సైతం సందర్శించారు. భజరంగ్ గణేష్ మండల్ స భ్యులు జిల్లా ఏస్పీ, డి.ఎస్ ప్పి లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం భ జరంగ్ మండపంలో కొలువు దిరినటువంటి గణనాతుని దర్శించుకొని గణనాతుని హార తిని ఆదుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గణేష్ ఊస్సవా లను హిందూ సంప్రదాయబ ద్ధంగా శాంతి యుతంగా జరు పుకోవాలని జిల్లా ఏస్పీ అఖిల్ మహాజన్ భజరంగ్ గణేష్ మం డల్ కమిటీ సభ్యులకు సూ చించారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఏస్పీ,అఖిల్ మహాజన్ డి.ఎస్.పి జీవన్ రెడ్డి, హిందూ ఉత్సవా కమిటీ పట్టణ అధ్య క్షులు హనుమన్లు, రజక సంగ మ్ పట్టణ అధ్యక్షులు సంతో ష్, భజరంగ్ గణేష్ మండల్ సభ్యులు పాల్గొన్నారు.



# గోదారిలో పడి బతికిన మేకల కాపరి మల్లయ్యను పరామర్శించిన ఎంపీడీవో రత్నాకర్ రావు

**ఖానాపూర్ రూరల్ ఆగష్టు 31 (ప్రజా జ్యోతి )**

ఎడతెరిపి లేకుండా కూర్చున్న భారీ వర్షాలు వరదలకు ఖానాపూర్ మండలంలోని భాదనకుర్తికు చెందిన మాదాసు మల్లయ్య మేకల కాపరి ప్రమాదవశాత్తు ఉప్పొంగిన గోదావరి నదిలో పడిపోయాడు అయితే అక్కడ ఉన్న ప్రజలు ఇదుకుంటూ వద్దుకురా ఈదుకుంటూ ఒడ్డుకురా అంటూ అరవడంతో ఒడ్డుకు చేరుకొని మల్లయ్య బతికిపోయాడు దీంతో ఖానాపూర్ ఎంపీడీవో చిక్యాల రత్నాకర్ రావు పంచాయతీ కార్యదర్శి సురేందర్ తో కలిసి ఆయన నివాసం ఉన్న బాధనుకుర్తి గ్రామాన్ని పరిసర గోదావరి నది ప్రాంతాల్ని సందర్శించి పరామర్శించారు బాధితుడు కడం మండలంలోని ధర్మజి పేట గ్రామానికి చెందిన వాడని గత 20 సంవత్సరాల క్రితం బాధన్ కుర్తి కి మేకల కాపరిగా పని చేస్తూ అక్కడే నివాసం ఉంటున్నారన్నారు ఎట్టకేలకు ప్రాణాలు దక్కడంతో మల్లయ్య కుటుంబీకులతో పాటు మండల స్థాయి అధికారులు ఊపిరి పీల్చుకున్నారు



## జాతీయ పతాక ఆవిష్కరణ



**మందమర్రి, ఆగస్టు 31(ప్రజాజ్యోతి):**

మందమర్రిలో అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రతి నెల చివరి ఆదివారం పతాక ఆవిష్కరణ ఆనవాయితీగా జరుగుతోందని జిల్లా అధ్యక్షుడు హాఫీజ్ ఊర్ రెహమాన్ తెలిపారు. జాతీయత భావం పెంపొందించడంతో పాటు కులమతాలకు అతీతంగా ఐక్యతకు ఇది దోహదం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సొత్తుకు సుదర్శన్ రావు, సొత్తుకు ఉదయ్ కుమార్, ఆలం శంకర్, మాయా తిరుపతి యాదవ్, జమీల్, సుకూర్, బండి శంకర్ గౌడ్, విజయ్, వీరన్న, రాయబారపు కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

**రామకృష్ణాపూర్, ఆగష్టు31 (ప్రజాజ్యోతి):**

రామకృష్ణాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్లో వందే భారత్ రైలుకు హొల్డింగ్ ఇప్పించినందుకు ఆదివారం రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆవరణంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె రాజు మాట్లాడుతూ ఎంపీ వంశీకృష్ణ మంచిర్యాల సింగరేణి ప్రాంత ప్రజల సౌకర్య%శీ% కోసం వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు మంచిర్యాల స్టేషన్ లో హొల్టింగ్ ఇచ్చేందుకు పార్లమెంట్ లో గలమెత్తి కేంద్ర ప్రభుత్వ రైల్వే శాఖతో పలుమార్లు చర్చలు జరిపి మంచిర్యాలలో హోల్టింగ్ ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపాల్ చైర్ పర్సన్ జంగం కళ, గోపు రాజం, పుల్లూరి కళ్యాణ్, పలిగిరి కనకరాజు, బత్తుల వేణు, నేరెళ్ళ చంద్రయ్య, కట్లా రమేష్, పాల రాజు, బొనగిరి రవీందర్, రాం సాయి, రాచర్ల సరేష్, కాసర్ల ప్రకాశ్,



రామగిరి శ్రీనివాస్, నల్లూరి రాజు, రవీందర్, రామస్వామి, రాములు, స్వరాజ్యం, మహిళా నాయకురాలు పుష్ప, సునీత పాల్గొన్నారు.

# గణపతి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి









**పట్టణంలోని పలు గణపతి మండపాల వద్ద పూజా కార్య క్రమాలు నిర్వహించిన జిల్లా ఎస్పీ**

**యువతకు డీజే, లేజర్ లైట్లు, పేపర్ యంత్రాలపై నిషేధమని సూచన**

**సరైన సమయంలో నిమర్జనం పూర్తి చేయాలి**

**స్వయంగా గణపతిమండపాల వద్ద పాయింట్ బుక్కు పరిశీల న**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 31, (ప్రజా జ్యోతి)**

గణపతి నవరాత్రి ఉత్సవాల ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ స్వ యంగా పట్టణంలోని పలు గ ణపతి మండపాల వద్ద పూజా కార్యక్రమాల నిర్వహించారు. అందులో భాగంగానే మొద టగా పట్టణంలోని సార్వజనిక్ గణేష్ మండల్, బుక్తాపూర్ లో ఉన్న శ్రీ సాయి రాజ్ గణేష్ మండల్, రిమ్స్ వద్ద గల వి నాయక మందిరాన్ని, ధోబి కా లనీ వద్దగల గణపతి మండ పాలను సందర్శించి యువత కు పలు సూచనలు చేశారు. సీసీ కెమెరాల యొక్క ప్రాధా న్యతను తెలియజేసి సీసీ కెమె రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సరైన సమయం లో నిమర్జనం శోభాయాత్రను పూర్తి చేసి ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చే సుకోకుండా జాగ్రత్తలు పాటిం చాలని సూచించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలలో డీజే ల కు, లేజర్ లైట్లకు పేపర్లు చల్లే యంత్రాలకు అనుమతులు లే వని తెలియజేశారు. గణపతి మండపాల వద్ద గల పాయిం ట్ బుక్కులను పరిశీలించారు. గణపతి మండపాల వద్ద జిల్లా ఎస్పీని మండప కమిటీ సభ్యు లు ఘనంగా సత్కరించారు. వినాయక మందిరంలో ప్రత్యే కంగా పూజా కార్యక్రమాలు ని ర్వహించి, తదుపరి గోమాత సేవలో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, కె నాగరా జు, కర్ర స్వామి, కే ఫణి ధర్, పోలీస్ సిబ్బంది, హిందూ ఉ త్సవ సమితి అధ్యక్షుడు బొం పల్లి హనుమండ్లు, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గురైన రైతు రాజమల్లును పరమార్శించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లు

**మంచిర్యాల, 31, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం సార్వాయిపేట గ్రామానికి చెందిన రైతు రాజమల్లు 2 రోజుల క్రితం పిడుగుపాటుకు గురయ్యారు . విషయం తెలుసుకున్న వెంటనే పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పందించారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక ఎస్ఐకి ఫోన్ చేసి రైతు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధలో ఉన్న కుటుంబానికి అండగా ఉంటామని, కావాల్సిన సహాయం అందించేందుకు తాను గాని, మంత్రిగ గాని ఎప్పుడూ ముందుంటామని ఎంపీ భరోసా ఇచ్చారు. ప్రస్తుతం రాజమల్లు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎంపీ వంశీకృష్ణ, కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ఆసుపత్రిని సందర్శించి, రాజమల్లు ను పరామర్శించారు .అయన ఆరోగ్య పరిస్థితిని గురించి మెడికల్ సూపర్డెంట్ ని అడిగి తెలుసుకున్నారు, అన్ని విధాలుగా అండగా ఉంటామని బరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన వైద్య సౌకర్యాలు కల్పించేందుకు అధికారులను ఆదేశించారు. ఎంపీతో పాటు కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలూరి సంపత్, దుర్గం వెంకటస్వామి, బోయిని నగేష్ దొర, దైయిత ప్రకాష్, గుర్రం సమ్మయ్య, పటేల్ బన్సీ నాయక్, పడాల మహేష్, కొండు వెంకటేష్, రాళ్ల బండి రామచంద్రు, పోలవేన రాజబాబు, రాళ్ల బండి వెంకటేష్, ఐటి పాముల రాజేష్ తదితరులు కూడా రాజమల్లును పరామర్శించారు.



# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పోస్ట్ ఖాళీ!

**మంచిర్యాలరూరల్ ఆగష్టు31(ప్రజాజ్యోతి )**

మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా విధులు నిర్వహించిన డా.బి.హరీష్ రాజ్ ఈరోజు పదవి విరమణ చేశారు.దాదాపుగా బాధ్యతలు చేపట్టిన 10 నెలల కాలంలోపు పదవి విరమణ తో బాధ్యతలు ముగిసే అధికారిని జిల్లాకి కేటాయించడం రాజకీయ ప్రాబల్యం ఉందని కొంతవరకు సామాజిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఏది ఏమైనా వైద్య ఆరోగ్యశాఖ మరో జిల్లా అధికారిని వీలైనంత తొందరలో కేటాయించాలని జిల్లా ప్రజానీకం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. జిల్లా ప్రాంగణ పరిసర ప్రాంతాలలో పేద, మధ్యతరగతి ప్రజలు అత్యధికంగా నివసిస్తున్నారు. వారికి విద్యా, వైద్యం ప్రధానంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది.

# డైరెక్టర్ గా సెలెక్ట్ అయిన యం. తిరుమల రావుకు సన్మానం



**మంచిర్యాల, 31, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

యం. తిరుమల రావు సింగరేణి డైరెక్టర్ (ఈ %ఁ% ఎం) గా సెలెక్ట్ అయిన సందర్భంగా, ఎస్టిపిపి సిఎంఓఏఐ ఆధ్వర్యంలో ఆదివారం ఆయనను ఓసిపిల జి ఎం డివిఎస్ న్ రాజు, ఎల్లందు జి ఎం వీసం కృష్ణయ్య, ఎస్టిపిపి ఈడి సి ఎచ్ .చిరంజీవి లు ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో ఇంకా సీఎంఓఏఐ. ఎస్టిపిపి ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్ , జనరల్ సెక్రెటరీ సంతోష్ కుమార్, జాయింట్ సెక్రటరీ గుర్రాల రమేష్, జాయింట్ ట్రెజర్ మోహన్ సింగ్ లు కూడా పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ కార్యక్రమం

**రామకృష్ణాపూర్, ఆగష్టు31 (ప్రజాజ్యోతి):**

గణపతి నవరాత్రులను పురస్కరించుకొని రామకృష్ణాపూర్ పట్టణంలోని భగత్ సింగ్ నగర్ లోని ఫ్రెండ్స్ గణేష్ మండలి వద్ద ఆదివారం నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి రవి కుంకుమ పూజా యొక్క మహత్యాన్ని భక్తులకు వివరించారు. కుంకుమ పూజ చేయడం అంటే సాంక్షత్తు అమ్మవారి అనుగ్రహాన్ని పొందడానికి చేసే ప్రత్యేక పూజ అని తెలిపారు. దేవతల అనుగ్రహం, ఆశీస్సులు పొందడంతో పాటు కోరిన కోరికలు తీరుతాయని చెప్పారు. ఈ కుంకుమ పూజలో మహిళ భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# సేవ భావంతో గణేష్ ఉత్సవాలు నిర్వహించడం ఆదర్శనీయము

### మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు డాక్టర్ చుంచు రాజు కిరణ్

### మంచిర్యాల విశ్వ కళ సమితి గణేష్ మండలి వద్ద రక్తదాన శిబిరం



**మంచిర్యాల, 31, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

సేవ భావంతో గణేష్ ఉత్సవాలు నిర్వహించడం ఆదర్శనీయమని హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు డాక్టర్ చుంచు రాజు కిరణ్ అన్నారు. పాత మంచిర్యాల విశ్వ కళ సమితి గణేష్ మండలి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల భాగంగా ఆదివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఏర్పాటు చేసిన శిబిరంలో గణేష్ మండలి సభ్యులు, గ్రామానికి చెందిన యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు డాక్టర్ చుంచు రాజు కిరణ్ దాతలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సర్టిఫికెట్లను అందించారు. రక్తదాన శిబిరాన్ని సందర్శించి మండల సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. గణేష్ మండలికి హిందూ ఉత్సవ సమితి నుండి ప్రత్యేక ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో విశ్వ కళా సమితి సభ్యులు డిసిసిబి డైరెక్టర్ ఎర్రం తిరుపతి, దుర్గం శ్రీకర్, గొర్రె వైభవ్ కుమార్, సంధనగిరి సంపత్, తొగరి సాయి కృష్ణ, సాయి అవినాష్, ఇసారపు మొగిలి, ఎలుక శ్రీనివాస్, బంటు సాయి, ఇస్సారపు సాయి, మహేష్, కల్లు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి వెలుతురు ప్రసరింప జేసేందుకు తమ జీవితాలను పణంగా పెట్టిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల జీవితాల్లో చీకట్లు క్రమ్ము కుంటున్నాయి

### ఆళవందార్ వేణు మాధవ్,ఉప ప్రధాన కార్యదర్శి,సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్

**మంచిర్యాల, 31, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**



దేశానికి వెలుతురు ప్రసరింప జేసేందుకు తమ జీవితాలను పణంగా పెట్టిన కోల్ ఇండియా, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల జీవితాల్లో చీకట్లు క్రమ్ము కుంటున్నాయని, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు .ఆదివారం ఆయన మాట్లాడుతూ,గౌరవ ప్రదమైన జీవితం కొనసాగాలంటే ఆర్థిక భద్రత,వైద్య సౌకర్యాలు అవసరమని, ఇట్టి అవసరాలు తీర్చేందుకు బొగ్గు విశ్రాంత ఉద్యోగులకు కోల్ మైన్స్ పెన్షన్ స్కీం-1998 ప్రకారం 27 సంవత్సరాల క్రితం కనీస పెన్షన్ రూ.350 నిర్ణయించారని, నేటి ధరలకు అనుగుణంగా కరువు భత్యం లేని పెన్షన్ పెరగకపోవడం వలన దేశ వ్యాప్తంగా ఐదు లక్షల పెన్షన్దారులు దారిద్ర్య రేఖ దిగువున జీవిస్తున్నారన్నారు .ఎన్నో సార్లు పెన్షన్ పెంచాలని, మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని కేంద్ర మంత్రులకు, రాజకీయ నేతలకు వినతులు సమర్పించినను ఆశాజనక చర్యలు ప్రభుత్వాలు చేబట్టలేదని, పార్లమెంట్ ప్రతిపాదించిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫార్సులను కూడ అమలుపరుచుటలేదని, కావున 2007 కు ముందు రిటైర్ కాబడిన వారికి 500 శాతం పెన్షన్ పెంచాలని,వినియోగదారుల ధర సూచిక ను బట్టి కరువు భత్యంతో అనుసాధించి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక సారి పెన్షన్ సవరణ జరపాలని,కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ రద్దు చేసి బొగ్గు మంత్రిత్వ శాఖ, ఆర్థిక మంత్రిత్వశాఖ,కోల్ ఇండియా,సింగరేణి,పెన్షన్ ఫండ్ రెగ్యులేరిటీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో జాతీయ పెన్షన్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు .కోల్ ఇండియా, సింగరేణి వార్షిక లాభాల్లో 2 నుంచి 3 శాతం వరకు,కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి,కేంద్ర బడ్జెట్ కోల్ పెన్షన్ ఫండ్ కేటాయించాలని,కోల్ మైన్స్ పెన్షన్ పెంచాలని,విశ్రాంత ఉద్యోగులకు, అధికారులకు ఒకే రకమైన వైద్య విధానం అమలు పరచాలని ,మెడికల్ బిల్స్ లో రియంబర్స్మెంట్ చెల్లింపు లో జాప్యం నివారించాలని, తదితర డిమాండ్లు పరిష్కరించాలని సెప్టెంబర్ 15 న కోల్ ఇండియా హెడ్డాఫీస్ ముందు కలకత్తా భారీ ప్రదర్శన నిర్వహించాలని ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపు పేరుకు కోల్ ఇండియా,సింగరేణి విశ్రాంత ఉద్యోగులు సిద్ధమవుతున్నారన్నారు .

# ఒడిశా ఇన్చార్జ్ ధర్మేంద్ర ప్రధాన్ను సింగరేణి సంస్థ ఈ.డి. (కోల్ మూవ్మెంట్ ) అండ్ సివిఓ బి. వెంకన్న జాదవ్.ఐఆర్టిఎస్

**మంచిర్యాల, 31, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

కేంద్ర విద్యాశాఖ మంత్రి, ఒడిశా ఇన్చార్జ్ ధర్మేంద్ర ప్రధాన్ను సింగరేణి సంస్థ ఈ.డి (కోల్ మూవ్మెంట్ ) అండ్ సివిఓ బి. వెంకన్న జాదవ్.ఐఆర్టిఎస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నైనీ కోల్ బ్లాక్ నుంఛి బొగ్గు రవాణా, లాజిస్టిక్స్ సంబంధిత అంశాలపై చర్చించారు. నైనీ గని కార్యకలాపాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగేందుకు స్థానిక ప్రజలు, రాజకీయ నాయకులు, ఛెండిపాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ఒడిశా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అందరూ పూర్తి సహకారం అందిస్తారని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే బొగ్గు సమీప రవాణా పాయింట్లకు సులభంగా చేరేలా చర్యలు తీసుకోవడంతో జెన్కోలకు కావలసిన విద్యుత్ ఉత్పత్తి అవసరాలు నిరంతరంగా నెరవేరుతాయని మంత్రి భరోసా ఇచ్చారు.



# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## ఎస్సీ,ఎస్టీ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న...

**జన్నారం,ఆగస్టు31(ప్రజాజ్యోతి)**



ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, పిఆర్సి ని ప్రకటించి అమలు చేయాలని, ఎస్సీ ఎస్టీ టిఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న అన్నారు. జన్నారంలోని ఆర్ట్స్ అండ్ క్రియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయుల నియామకాల్లో అనుసరిస్తున్న రిజర్వేషన్ పదోన్నతులలో కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. క్యాడర్లలో సరిపడు ఉపాధ్యాయులు ఉన్నారనే సాకుచూపి రిజర్వేషన్లు అమలు చేయకపోవడాన్ని ఎస్సీ ఎస్టీ టీఎఫ్ తీవ్రంగా ఖండిస్తుంది. పెండింగ్ డీఎ లను వెంటనే చెల్లించాలని, సిపిఎస్ ను రద్దుచేసి, ఓ పి ఎస్ ను అమలు చేయాలన్నారు. జి.ఓ 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరినీ, వారి వారి సొంత జిల్లాలకు పంపించాలన్నారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులందరికీ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, వివిధ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్, పార్ట్ టైం ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలన్నారు. నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేయాలన్నారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల, పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. ఉపాధ్యాయుల అవార్డులను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఇటీవల పదోన్నతి పొందిన రామ టెంకి శ్రీనివాస్ ని సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో నాయకులు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు. బాదావత్ ప్రకాష్ నాయక్ ,జిల్లా అధ్యక్షులు రామటంకి శ్రీనివాస్, మండల అధ్యక్షులు తుగూరు గోపాల్ నాయకులు జాడి ధర్మయ్య ,శంకర్ ,యుటిఎఫ్ దండపల్లి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కుంపు కరాటే పోటీలలో మండల వాసుల ప్రతిభ



**కాసిపేట ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)**

కాసిపేట మండలంలోని ముత్యంపల్లి గ్రామానికి చెందిన మంద విశ్వాని, మంద విశ్వతేజ కరాటే కుంపు పోటీలలో తమ ప్రతిభ కనబరిచారు. ఆదివారం మందమర్రి కమ్యూనిటీ హాల్ లో రెండవ తెలంగాణ రాష్ట్ర ఓపెన్ కుంపు అండ్ కరాటే పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి ఏసీపీ రవీందర్, మందమర్రి ఎస్సై



రాజశేఖర్,గ్రౌండ్ మాస్టర్ కంటెష్ పాల్గొన్నారు. మంద విశ్వాని నాలుగవ తరగతి, విశ్వతేజ్ రెండవ తరగతి శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్నారు. ఆదివారం నిర్వహించిన పోటీలలో విశ్వాని ప్రథమ స్థానంలో నిలువగా, విశ్వతేజ్ తృతీయ స్థానంలో నిలిచారు. ఇరువురిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో రవీందర్, హరికృష్ణ, జెట్టి కృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**జన్నారం,ఆగస్టు31(ప్రజాజ్యోతి)**

జన్నారం: వరద బాధితులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదుకుంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క తెలిపారు. కుండపోత వానలతో అతలాకుతలమైన మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో ఆదివారం ఆమె పర్యటించారు. తిమ్మాపూర్, రాంపూర్,తపాలాపూర్ గ్రామాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో తిరిగారు. నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి బాధితులతో మాట్లాడారు. ప్రజలతో సమావేశామై వాళ్ల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఎవరూ ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇండ్లు కూలిపోయినోళ్లకు ఇందిరమ్మ ఇండ్లు, దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం అందజేస్తామని చెప్పారు. వరద ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం జిల్లాకు రూ.కోటి చొప్పున సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేశారు. వర్షాల వల్ల ఇండ్లు కూలిపోయినోళ్లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. సుగుణక్క వెంట నాయకులు చిందం చంద్రయ్య, ప్రదీప్,కోవా శాంతయ్య,గుగులావత్ రవి, కనక వెంకటేష్,గుండా లచ్చయ్య,కోవా భూమయ్య, శంకరయ్య, జాడి రాజన్న, గోలకొండ రాజన్న, దాసరి వెంకటేష్, చిందం ముత్తయ్య తదితరులు ఉన్నారు.



# గనుల్లో భద్రత పెంపుదలకు పటిష్టమైన చర్యలు

## ప్రమాద రహిత సంస్థగా సింగరేణి కార్మిక సంఘాల సూచనలను పరిగణలోకి తీసుకుంటాం

## రక్షణ త్రైపాక్షిక సమావేశంలో సీఎండీ ఎన్.బలరామ్

**మంచిర్యాల ,31,ఆగస్ట్ (ప్రజాజ్యోతి ):**

రక్షణే ప్రథమం.. రక్షణే ఎల్లప్పుడు.. రక్షణే చివరివరకు...అంటూ 49వ రక్షణ త్రైపాక్షిక సమీక్ష సమావేశాన్ని ఆదివారం మంచిర్యాలలో నిర్వహించారు . గనుల్లో భద్రత పెంపుదలకు పటిష్టమైన చర్యలని, ప్రమాద రహిత సంస్థగా సింగరేణి కార్మిక సంఘాల సూచనలను పరిగణలోకి తీసుకుంటామని రక్షణ త్రైపాక్షిక సమావేశంలో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు .గనుల్లో భద్రత పెంపుదలకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని కార్మిక సంఘాలు చేసిన సూచనలను పరిగణలోకి తీసుకొని అవసరమైన చర్యలను తక్షణమే తీసుకుంటామని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి శ్రీ ఎన్.బలరామ్ గారు తెలియజేశారు. మంచిర్యాల ఎంఎన్ఆర్ గార్డెన్స్ లో అదివారం జరిగిన 49వ రక్షణ త్రైపాక్షిక సమీక్ష సమావేశంలో ఆయన డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ అధికారులు, గుర్తింపు, ప్రాతినిధ్య కార్మికసంఘాల ప్రతినిధులు, సింగరేణి అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. సమావేశానికి డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉజ్వల్ థా అధ్యక్షత వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. చైర్మన్ అండ్ ఎండి బలరామ్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ఉత్పత్తిలో ఆదర్శప్రాయంగా ఉందని, అలాగే రక్షణలో కూడా ప్రమాద రహిత కంపెనీగా రూపుదిద్దాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, ప్రతి కార్మికుని ప్రాణాలు ఎంతో విలువైనవని జరగకుండా, ప్రమాదాలను నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని, అలాగే యాజమాన్యంతో పాటు కార్మికులు కూడా రక్షణను ఖచ్చితంగా పాటించాలని కోరారు. ప్రాణనష్టం చాలా ప్రమాదాల్లో నిర్లక్ష్యం, నిర్లిప్తత వల్లే చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రక్షణ లేని పని ప్రదేశాల్లో విధులు నిర్వహించమని యాజమాన్యం ఎప్పుడూ ఒత్తిడి చేయబోదని అదే సమయంలో ప్రతీ ఒక్కరూ కూడా స్వీయ రక్షణ అత్యంత ముఖ్యమన్న విషయాన్ని గ్రహించాలని సూచించారు. అలాగే మహిళా ఉద్యోగులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, వారి రక్షణ తప్పనిసరిగా



సంస్థ చూసుకుంటుందన్నారు .ఈ సమావేశంలో గనుల్లో రక్షణ పెంపుదలకు కార్మిక సంఘాలు అనేక సూచనలు చేశాయి. నాణ్యమైన హెల్మెట్లు, బూట్లు సరఫరా చేయాలని, వైద్య సేవలు పెంపుదల, క్యాంటీన్లలో మెరుగైన సౌకర్యాలు. కొత్త యంత్రాల కొనుగోలు, ఆధునీకరణ, అవసరమైన సిబ్బంది నియామకం వంటి అనేక అంశాలపై గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య , జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్ , ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ , ఇతర నాయకులు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో మహిళలకు భూగర్భంలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. అనంతరం సంస్థ డైరెక్టర్లు (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, (ఆపరేషన్స్) ఎల్ వి సూర్యనారాయణ , (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కె వెంకటేశ్వర్లు , (పా ) గౌతం పొట్రూ,ఐఎఎస్ రక్షణ చర్యలపై ప్రసంగించారు. సమావేశంలో ముందుగా ఇటీవల పలు ప్రమాదాల్లో మృతి చెందిన కార్మికులకు సంతాపం ప్రకటించారు. కార్యక్రమానికి జనరల్ మేనేజర్ సేఫ్టీ కార్పొరేట్ చింతల శ్రీనివాస్ రక్షణ నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, ఎస్ సి జడ్, హైదరాబాద్, టి.ఆర్. కన్నన్, డైరెక్టర్ (ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్) డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి జర్నలిస్ట్ లు కృషి చేయాలి

## సామాజిక వేత్త డాక్టర్ నీలం సంపత్.




**లక్షెట్టిపేట,ఆగష్టు31(ప్రజాజ్యోతి):**

ప్రజా సమస్యల పరిష్కారానికి జర్నలిస్ట్ లు కృషి చేయాలని. సమాజంలో పాత్రికేయవృత్తి కత్తి మీద సాము లాంటిదని ప్రముఖ సామాజిక వేత్త, రోడ్డు భద్రత సలహాదారు, ప్రముఖ పత్రికల ఎడిటోరియల్ వ్యాసకర్త డాక్టర్ నీలం సంపత్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవన్ లో ' సమాజంలో మీడియా పాత్ర' అనే అంశంపై జర్నలిస్ట్ లకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెతికి, ఆలోచించి, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా మీడియా ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుందని వివరించారు. జర్నలిస్ట్ లు భయం లేకుండా ఎలాంటి సంకోచం లేకుండా వార్తలు రాయాలని సూచించారు. వృత్తి ధర్మాన్ని నిర్వహించే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులు ఉంటాయని వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. పాలకులను, ప్రతిపక్షాలను ప్రజల మేలు కోసమే పని చేసేలా జర్నలిస్ట్ ల వార్తలు ఉండాలన్నారు. బెదిరింపులకు భయపడకుండా ప్రజల కోసం మీడియా నిలబడాలన్నారు. ఎన్నో మంది ఎన్నో రకాలుగా త్యాగం చేస్తేనే నేడు మనం స్వేచ్ఛగా బ్రతుకుతున్నామని పలు ఉదాహరణలతో వివరించారు. మీడియా అనేది సామాజిక బాధ్యతలో భాగమని, సమాజాభివృద్ధి కోసం మీడియాకు భారత రాజ్యాంగంలో డాక్టర్ అంబేద్కర్ ప్రత్యేక స్థానాన్ని కల్పించారని గుర్తు చేశారు. అంతకుముందు డాక్టర్ నీలం సంపత్ ను జర్నలిస్ట్ లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్, ప్రధాన కార్యదర్శి చెరుకు వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శి చీకటి తిరుపతి, ట్రెజరర్ సందీప్ కుమార్, పాత్రికేయులు లక్ష్మీ రాజం, అత్తె సుధాకర్, నంది తిరుపతి, గణవేణి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



**తాండూర్ ఆగస్టు 31 ప్రజా జ్యోతి**

దేశ ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నే రాహుల్ గాంధీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తాండూర్ మండల కేంద్రం ఐబీ సెంటర్ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన చేపట్టారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రధానికి ఆయా దేశ అధ్యక్షులు ప్రజలు నీరాజనం పడుతుంటే రాహుల్ గాంధీ దేశ ప్రధానిపై వారి తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.బహిరంగ క్షమాపణ చెప్పక పోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దూడపాక భరత్ కుమార్, జిల్లా కార్యదర్శి రామగోని మహీధర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి, పులగం తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, మండల కోశాధికారి రాచర్ల సురేష్, సీనియర్ నాయకులు సిద్ధం మల్లేష్, ఆవుల చందు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేద్దాము

### జె నర్సింగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్సి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్రం




**మంచిర్యాల ,31,ఆగస్ట్ (ప్రజాజ్యోతి ):**

ఎస్సి సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేద్దామని అందుకు అందరు అందరు కలసి కట్టుగా కృషి చేయాలని ఎస్సి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె నర్సింగ్ కోరారు . ఆదివారం శ్రీరాంపూర్ ఆర్ కే 6 ఆర్ట్స్ ఎయిమ్స్ స్కూల్ లో ఎస్సి సంక్షేమ సంఘం ముఖ్య నాయకుల సమావేశాన్ని నియోజకవర్గ అధ్యక్షులు గుమ్మడి శ్రీనివాస్ , యూత్ జిల్లా అధ్యక్షులు బింగి సదానందం ల అధ్యక్షతన నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె నర్సింగ్ పాల్గొని మాట్లడారు . జిల్లాలోని అన్ని ఏరియాలలో ఎస్సీ సంక్షేమ సంఘం కమిటీలు వేస్తూ సంఘం ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ రోజు కేంద్రంలోని మతోన్మాద బిజెపి ప్రభుత్వం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చలనే కుట్ర చేస్తూ రిజర్వేషన్లను తొలగించాలని కుట్రలను కుతంత్రాలను చేసున్న వాటిని కుకిటివేళ్ళతో పెకిలిం చేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వాదులు సిద్ధం కావాలని కోరారు. ఈ సమావేశం సందర్భంగా సంఘం నిర్మాణం బలోపేతం కోసం నలదిక్కుల వ్యాపించ డం కోసం జిల్లా వ్యాప్తంగా కమిటీలను నియమిస్తున్నామన్నారు.

# సెంట్రల్ కమిటీ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం మందమర్రి ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ప్రవీణ్ నాయక్



**కాసిపేట ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)**

మందమర్రి ఏరియా లోని సింగరేణి ఉద్యోగుల సంక్షేమ సంఘం రిజిస్ట్రేషన్ నంబర్ :7856/2001 సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో సి ఈ ఆర్ క్లబ్ లో మందమర్రి ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా బుక్య ప్రవీణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సెంట్రల్ కమిటీ ప్రెసిడెంట్ దరావత్ పంతుల తెలిపారు వీరి పదవీ కాలం నేటితో 3 సంవత్సరాలు కాగా ఏరియాలోని సింగరేణి ఉద్యోగుల సమస్యలపై నిరంతరం కృషి కి యోగ్యులైన వారిని నియమించడం పట్ల సింగరేణి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ ప్రెసిడెంట్ బోడ వీరన్న, వైస్ ప్రెసిడెంట్ కునుసోత్ తారాచంద్, మందమర్రి ఏరియా ప్రెసిడెంట్ బానోత్ రాము సివిల్,ఏరియా లైజనింగ్ ఆఫీసర్ బాబు జాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్,ఏరియా సెక్రటరీ ధారావత్ తిరుపతి, వైస్ ప్రెసిడెంట్ రాంబాబు, ట్రెజరర్ బాలకృష్ణ , జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ ,సింగరేణి ఉద్యోగులు ,మైన్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల సంక్షేమాధికారి మల్లారెడ్డి పదవి విరమణ.

లక్షెట్టిపేట, ఆగష్టు 31(ప్రజాజ్యోతి): మల్లారెడ్డి సేవలు మరువలేనివని డీ టీ డీ ఓ జనార్దన్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాల వసతి గృహ సంక్షేమాధికారి మల్లారెడ్డి పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ మల్లారెడ్డి ఎంతో బాధ్యతగా విధులు నిర్వర్తించడన్నారు. గిరిజన విద్యార్థుల అభ్యున్నతికి, సంక్షేమానికి హెచ్ డబ్ల్యూ ఓ కీలక పాత్ర వహించాల్సి ఉంటుందన్నారు. ఎన్నో ప్రాంతాల్లో ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత మల్లా రెడ్డి కి దక్కుతుందన్నారు. ఇప్పటి వార్డెన్స్ కు మల్లా రెడ్డి ఆదర్శం గా నిలిచారన్నారు. అంతకుముందు పలువురు వక్తలు మల్లా రెడ్డి సేవలను కొనియాడారు. అనంతరం పలువురు మల్లారెడ్డి దంపతులను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు వసతి సంక్షేమాధికారులు, రిటైర్డ్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

**మంచిర్యాల ,31,ఆగస్ట్ (ప్రజాజ్యోతి ):**

రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఆదివారం ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలను నిర్వహించారు .రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పూజా కార్యక్రమాన్ని నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు. అనంతరం సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారని, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు . ముఖ్యంగా రామగుండం కమిషనరేట్ పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల నిర్వాహకులు, యువత జాగ్రత్తలు తీసుకోవడం కనిపించిందని, ఇదేరీతిలో నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు సీపీ కోరారు .అనంతరం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గత ఐదు రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాథుని శోభయాత్రను సీపీ గారు ప్రారంబించగా, గణపతి దేవుని ప్రతిమను డప్పు వాయిద్యాలతో, పోలీస్ అధికారులు సిబ్బంది,

# చెన్నూర్ ఎస్బిఐ బ్యాంకు లోని బంగారు ఆభరణాల దొంగతనం చేదించిన పోలీసులు .. నేరస్తుల ఆరెస్ట్

## రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్.,

**మంచిర్యాల, 31, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

సంచలనం సృష్టించిన మంచిర్యాల జిల్లా చెన్నూర్ ఎస్బిఐ బ్యాంకు లోని బంగారు ఆభరణాల దొంగతనం కేసు ను పోలీసులు చేదించారు .నిందితులను అరెస్ట్ ప్రెస్ ఆదివారం రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్., పాల్గొనే వివరాలను తెలిపారు .మొత్తం 44 నిందితులను అరెస్థ చేయాగా వారిలో ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులు ఉన్నారని , రికవరీ అయిన బంగారు నగలు 15.237 కిలోల బంగారు ఆభరణాలని , రికవరీ అయిన నగదు మొత్తం 1 లక్ష 61 వేల 730 గా తెలిపారు . వివరాల ప్రకారం 2025 ఆగస్టు 23వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో, రితేష్ కుమార్ గుప్తా, రీజినల్ మేనేజర్, ఎస్బీఐ చెన్నూర్ పీఎస్ చెన్నూర్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు ప్రకారం బ్యాంకులో 402 గోల్డ్ లోన్ ఖాతాల ఆభరణాలు (25.17 కిలోల బంగారం) విలువ రూ.12.61 కోట్లు , నగదు రూ.1.10 కోట్లు దుర్వినియోగం చేయబడి, దొంగిలించబడ్డాయని తెలిపారు .ఈ ఫిర్యాదు అందుకున్న వెంటనే రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ , ఏ. భాస్కర్, ఐపీఎస్ డీసీపీ మంచిర్యాల్ పర్యవేక్షణలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు బాధ్యతను ఏ. వెంకటేశ్వర్, ఏసీపీ జైపూర్‌కు అప్పగించారు. దర్యాప్తు అధికారి ప్రత్యేక బృందాలు బ్యాంకును తనిఖీ చేసి, సాంకేతిక ఆధారాలను సేకరించి, క్యాషియర్ నరిగె రవీందర్ ఖాతాలో ఆడిట్ నిర్వహించగా భారీగా అనుమానాస్పద డిపాజిట్లు ఉన్నట్లు తేలింది. ప్రధాన నిందితుడు నరిగె రవీందర్ (క్యాషియర్)ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా, ఆయన చెప్పిన



ప్రకారం అక్టోబర్ 2024కు ముందే ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లో రూ.40 లక్షలు పోగొట్టుకున్నాడు. తన నష్టాన్ని పూడ్చుకోవడం కోసం మరింత బెట్టింగ్ కొనసాగించడానికి బ్రాంచ్ మేనేజర్ వెన్నపురెడ్డి మనోహర్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి లక్కాకుల సందీప్‌తో కలిసి మోసానికి పాల్పడ్డాడు. బ్యాంక్ కరెన్సీ ఛెస్ట్ యొక్క తాళం మేనేజర్ , క్యాషియర్ సంయుక్త ఆధీనంలో ఉండేది. మేనేజర్ వెన్నపురెడ్డి మనోహర్ తన తాళాన్ని క్యాషియర్‌కు ఇచ్చాడు . దాన్ని ఉపయోగించుకుని, నరిగె రవీందర్, క్యాషియర్, మేనేజర్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి సహకారంతో బంగారం, నగదు దొంగిలించేందుకు పథకం రచించాడన్నారు .అక్టోబర్ 2024 నుంఛి తరచూ గోల్డ్ లోన్ చెస్ట్ నుండి బంగారం తీసి, తన స్నేహితులు %-% కొంగోండి బీరష్ (సేల్స్ మేనేజర్, ఎస్బిఎఫ్సి , మంచిర్యాల), కొడాటి రాజశేఖర్ (కస్టమర్ రిలేషన్ మేనేజర్, ఎస్బిఎఫ్సి మంచిర్యాల), బొల్లి కిషన్ (సేల్స్ ఆఫీసర్, ఎస్బిఎఫ్సి మంచిర్యాల్)కు అప్పగించేవాడు. వీరు ఆ బంగారాన్ని ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలలో తాకట్టు పెట్టి, డబ్బును తమ ఖాతాల్లో జమ చేసి, కొంత కమిషన్ తీసుకుని మిగతా మొత్తాన్ని క్యాషియర్ రవీందర్‌కి బదిలీ చేసేవారని తెలిపారు ఇప్పటి వరకు నిందితులు 10 ప్రైవేట్ గోల్డ్ లెండింగ్ 44 మంది పేర్లపై 142 గోల్డ్ లోన్లు తీసుకున్నారని, అలాగే, క్యాషియర్ నరిగె రవీందర్ బ్రాంచ్ మేనేజర్‌తో కుమ్మక్కై తన భార్య, మరిది , స్నేహితుల పేర్లతో తప్పుడు గోల్డ్ లోన్లు 42 మంజూరు చేసి, బంగారం లేకుండానే రూ.1.58 కోట్లు (అంటే 4.14 కిలోల బంగారం తాకట్టు పెట్టినట్లు చూపించారు) విత్‌డ్రా చేసుకున్నాడని, అంటే వాస్తవ నష్టం 21 కిలోల బంగారం విలువ అని, అలాగే క్యాషియర్ డబ్బు అ నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు .

# సింగరేణిలో చోటుచేసుకున్న ప్రమాదాలను సమీక్షించి, భవిష్యత్తులో అలాంటి పమాదాలు మళ్లీ పునరావృతం కాకుండా నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలి

## బి. జనక్ ప్రసాద్, సెక్రటరీ జనరల్, ఐఎన్టీయూసీ, శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్



**మంచిర్యాల ,31,ఆగస్ట్ (ప్రజాజ్యోతి ):**

సింగరేణిలో చోటుచేసుకున్న ప్రమాదాలను సమీక్షించి, భవిష్యత్తులో అలాంటి ప్రమాదాలు మళ్లీ పునరావృతం కాకుండా డి జి ఎం ఎస్ నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలని సెక్రటరీ జనరల్, ఐఎన్టీయూసీ, శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ యాజమాన్యాన్ని కోరారు. మంచిర్యాల్‌లోని గద్దెరాగడి ఎంఎస్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన సమావేశంలో సింగరేణి 49వ త్రైపాక్షిక సమావేశంలో సెక్రటరీ జనరల్, ఐఎన్టీయూసీ, శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్,ఇతర ఐఎన్టీయూసీ నాయకులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా బి. జనక్ ప్రసాద్ పలు విశయాలపై మాట్లడారు. కార్మికులను పనులకు కేటాయించే సమయంలో సరిపోయే మ్యాన్‌పవర్ కేటాయించాలని , అవసరమైన మెటీరియల్ సరఫరా చేయాలని , తగిన సూపర్‌విజన్ ఉండాలని . అప్పుడు మాత్రమే కార్మికులు, ఉద్యోగులపై అనవసరమైన పనిభారంలేకుండా, ప్రమాదాలు జరుగకుండా ఉంటుందని స్పష్టం చేశారు. సింగరేణి గనులు, ఓపెన్ కాస్ట్ లలో పనిచేస్తున్న మైనింగ్ సిబ్బంది, ఫిట్టర్లు, ఎలక్ట్రిషన్లు, ఈ పి ఆపరేటర్లు, అండర్ గ్రౌండ్ ఏఎస్ డి ఎల్ ఆపరేటర్లు, వర్క్‌షాప్,సి ఎచ్ పి విభాగాల ఉద్యోగుల రక్షణ, భద్రత సమస్యలపై ప్రత్యేక అంశాలను చర్చించారన్నారు .అలాగే, సింగరేణి సంస్థలో డి జి ఎం ఎస్ నిబంధనల ప్రకారం అండర్ గ్రౌండ్, ఓపెన్ కాస్ట్, వర్క్ షాప్, సి ఎచ్ పి లలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల రక్షణ, భద్రత కోసం మైన్స్ ఆక్ట్ ,మైన్స్ రూల్స్ ప్రకారం యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని , ఈ క్రమంలో నిబంధనలను విస్మరించిన అధికారులపై తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశామన్నారు .ఈ సమవేశం లో ఐఎన్టీయూసీ కేంద్ర నాయకులు జెట్టి శంకర్రావు కాంపెల్లి సమ్మయ్య సి. త్యాగరాజన్ పీ. ధర్మపురి యస్. నరసింహారెడ్డి లు పాల్గొని నాయకులు ప్రతిపాదనలు చేస్తూ మాట్లాడారు.

# విహెచ్పిఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 18వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ



సిర్పూర్ టౌన్:సెప్టెంబర్ 1,ప్రజా జ్యోతి న్యూస్:-
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండల కేంద్రంలో వీహెచ్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యం లో విహెచ్పిఎస్ 18 వ ఆవిర్భావ దినోత్సవ వేడు కలను ఆసరా,వయోవృ ద్ధులు,వితంతువులు,ఒం టరి మహిళలు,వికలాంగు ల పెన్షన్ దారులతో కలిసి ఘనంగా నిర్వహించి జెండాను ఆవిష్కరించా రు.ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ నాయకులు జలంపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు పిట్టల సత్యనారాయణ అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ! తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పింఛన్దారులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవే ర్చాలని అన్నారు. పెంచిన పింఛను వెంటనే అర్హులకు అందేటట్లు చూడాలని కోరారు.వికలాంగుల సమస్యలను సకాలంలో పరిష్కరించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అదే విధంగా వయవృద్ధుల,ఒంటరి మహిళల,వితంతువుల,వికలంగులకు పింఛన్లు సకాలంలో అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ మండల అధ్యక్షుడు గద్దల ప్రవీణ్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఉట్ల సిద్దార్థ వికలాంగులు మొహమ్మద్ ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన బ్రిడ్జి నిర్మాణానికి దాతల సహాయం

**జైపూర్: ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)**

నూతన బ్రిడ్జి నిర్మాణానికి దాతలు సహాయం సహాయం అందించారు ,జైపూర్ మండలంలోని ముదిగుంట గ్రామంలో నాలపై నూతన బ్రిడ్జి ని ఆదివారం నిర్మించారు. గత నెల రోజులుగా వాహనాల రాకపోకల కారణంగా పాత బ్రిడ్జి సగం వరకు కూలిపోవడంతో గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.దింతో చివరికి మిగతా భాగాన్ని జేసీబీ సాయంతో తొలగించి కొత్త బ్రిడ్జి నిర్మాణానికి గ్రామస్థులు ముందుకొచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు దాతలు సహకారం అందించారు. కాంట్రాక్టర్ గుండు తిరుపతి 6 బస్తాల సిమెంట్, కొంత మెటల్ అందించగా, జైపూర్ సత్యం 20 సిమెంట్ ఇటుకలు ఇచ్చారు. మిగతా ఖర్చులు గ్రామస్తులు స్వయంగా భరించి కొత్త బ్రిడ్జి నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.ఈ మేరకు గ్రామస్థులు మాట్లాడుతూ దాతల సహాయం మరియు గ్రామీయుల ఐక్యతతో ఈ పనిని సులభంగా పూర్తి చేసుకున్నాం. ఇకపై వాహన రాకపోకలు సులభతరం కానున్నాయి అని సంతోషం వ్యక్తం చేశారు.



## టీఎన్జీవోస్ పర్యావరణహిత సిద్ధి వినాయక మండలి వద్ద విశిష్ట పూజలు, అన్నదానం

**మంచిర్యాల ,31,ఆగస్ట్ (ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల కలెక్టరేట్ రోడ్ లోని టీఎన్జీవోస్ పర్యావరణహిత సిద్ధి వినాయక మండలి వద్ద ఆదివారం కమిటీ సలహాదారు బెల్లంపల్లి డివిజన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పుప్పాల హనుమంతరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ప్రత్యేకంగా ఏర్పరచిన సాంస్కృతి విభాగం ఆధ్వర్యంలో రాత్రి జన్నారం కళాకారులచే రాత్రి 11 గంటల వరకు భజన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గడియారం శ్రీహరి ,. కార్యనిర్వహణ అధ్యక్షులు గుండేటి యోగేశ్వర్, కమిటీ ముఖ్య బాధ్యులు కస్తూరి నాగేశ్వర్, సైండ్ల మొండయ్య, పొన్నమల్లయ్య, రామ్మోహన్ బాపూరావు,రాజేందర్, చంద్రశేఖర్ రెడ్డి ,పీ.స్వప్న బి.అరుణ, కమల,పుష్ప, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గణపతి మండపల వద్ద ఘనంగా కుంకుమ పూజలు



దండేపల్లి,ఆగష్టు 31 (ప్రజాజ్యోతి) : మండల వ్యాప్తంగా పలు గ్రామాలలోని గణపతి మండపాల వద్ద మహిళలు పెద్ద ఎత్తున కుంకుమ పూజలు నిర్వహించారు.గూడెం, వెల్గనూర్, ముత్యంపేట గ్రామాల్లో పలు గణపతి మండపల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.మ్యాదరిపేట, మామిడిపల్లి గ్రామాల్లో గణపతి మండపల వద్ద సాయంకాలం భజన కార్యక్రమం నిర్వహించారు. అలాగే గూడెం గ్రామంలోని శ్రీ సత్యనారాయణ గణేష్ భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమార్చనలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సైబర్ మోసగాళ్ల వలలో మోసపోయిన వ్యక్తి

కోల్ బెల్ట్ (ఆర్కేపీ) ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):
రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆదిల్ పేట గ్రామానికి చెందిన వ్యక్తి సైబర్ ఉచ్చులో పడి 70000 వేలు పోగొట్టుకున్నారు.పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం బాధితుడునికి వాట్సాప్ లో వర్క్ ఇండియా అనే పేరుతో ఒక మెసేజ్ వచ్చిందని,అందులో పార్ట్ టైం జాబ్ ఆఫర్ ఉందని తెలిపారు.వారిచే పంపిన లింక్ ద్వారా రివ్యూస్ ఇవ్వాలనీ,వాటి స్క్రీన్ షాట్ తీసి పంపితే రోజుకు రూ.3000 నుంచి రూ.6000 వరకు సంపాదించవచ్చని తెలిపారని తెలిపారు. మొదటగా వారు 1500 రూ పంపిన తరువాత, మెంబర్షిప్ అవసరం అని నమ్మించి నాలుగు ట్రాన్సాక్షన్లలో మొత్తంగా రూ.70,000 తీసుకున్నారని తరువాత డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగినపుడు ఎటువంటి స్పందన లేకపోవడంతో మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు పట్టణ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశారని,ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.పట్టణ ప్రజలకు బ్యాంక్ ఓటిపిలు లింకులు ఎవరితోనూ పంచుకోవద్దని,ఆన్లైన్ లో ధృవీకరించని ఉద్యోగ ఆఫర్లు, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని పట్టణ ఎస్ఐ సూచించారు. మోసపోతే వెంటనే 1930 నంబర్కి కాల్ చేసి,%ఖ౹ఖ.ఎఎవతీఎతీఱఎవ.ౖశీఙ.ఱఅ% లో ఫిర్యాదు చేయాలని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# ఇచ్చోడలో ఘనంగా గణనాథు ని నవరాత్రి ఉత్సవాలు

ఇచ్చోడ, ఆగష్టు 31 (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో గణేష్ నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా జ రుగుతున్నాయి. గణేష్ మండ లి ల వద్ద ప్రత్యేక పూజలు కా ర్యక్రమలు నిర్వహిస్తున్నారు. ప్రతీ రోజు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గ త ఐదు రోజులుగా ఇచ్చోడలో కొలువు దీరిన గణ నాథులు ప్ర త్యేక పూజలు అందు కుంటు న్నారు. ఆదివారం రెడ్డి కాలనీ లో ఉన్న బాలల గణేష్ మండ లి వద్ద మహిళలు భక్తి శ్రద్ధల తో ప్రత్యేక పూజలు,కార్యక్రమా లు నిర్వహించారు. గాజుల



పండుగ, కుంకుమార్చన, గోరిం టాకు తదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.రాత్రి బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగు కృష్ణా రెడ్డి ప్రత్యేక పూజలు చేసి మొక్కు లు తీర్చుకున్నారు. అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వ హించారు. అయ్యప్ప గుడి వద్ద ప్రతిష్టించి న గణేష్ నిమ జ్జనం అంగరం గ వైభవంగా నిర్వహించారు.

# ముగిసిన కరాటే పోటీలు.

మందమర్రి,ఆగస్ట 31(ప్రజాజ్యోతి ):

పట్టణంలో ఆదివారం కమ్యూనిటీ హాల్ కేంద్రంగా రెండవ తెలంగాణ రాష్ట్ర ఓపెన్ కుంఫు, కరాటే పోటీలను ఆర్గనైజర్ కే. రవీందర్ అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎసిపి రవి కుమార్ మాట్లాడుతూ పిల్లలు చెడు అలవాటుకు బానిస కాకుండా క్రీడా రంగాలపై ఆసక్తి చూపుతూ భవిష్యత్లో ముందుకు సాగాలన్నారు. పిల్లల కోసం మంచి ఆలోచనతో నిర్వాహకులు కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటమి సహజం అని క్రీడల ద్వారా మంచి క్రమశిక్షణ కలిగి ఉంటారని అన్నారు.




మాస్టర్ జెట్టి కృష్ణ సారధ్యంలో ప్రధమ స్థానంలో గెలుపొందిన విద్యార్థులు పెంద్యాల శ్రీ కృతి, కే శాన్విత్ వర్మ, ఎం అద్విక్, వి తరుణ్ తేజ్, సమన్విత, విశ్వని, శ్రీ వర్ధన్, సాయి లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ ఐ రాజశేఖర్, గ్రాండ్ మాస్టర్ వెంకటేష్, అసిస్టెంట్ గ్రాండ్ మాస్టర్ హరి కృష్ణ, కోచ్ జెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతాధికారుల ఆదే శాల మేరకు పశువుల యజమానులకు నోటీసులు జారీ చేసినమారని దుస్థితి వాహన దారులకు ఇబ్బంది ఎన్నో ప్రమాద ఘటనలు

**పశువు సంరక్షణ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు పట్టాలని అధికారులను కోరుతున్న ప్రజలు**

సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 1, ప్రజా జ్యోతి న్యూస్:-

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలో బస్టాండ్ మెయి న్ రోడ్డుపై విపరీ తమైన పశువుల సంచారం పట్టించుకోని అధికారులు ఇబ్బంది పడుతున్న వాహ నదారులు ప్రజలు,ఇదిలా ఉండగా గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పోలీస్ స్టేషన్ లో నిర్వహిం చిన శాంతి సమావేశానికి పాల్గొన్న డీఎస్పీ రామాను జం,సిఐ సంతోష్ కుమార్ కు మాజీ ఎంపిటిసిలు అహ్మద్ దుర్గం విక్రమ్ పశువుల సంచారంతో వాహనదారులకు ఎన్నో దుర్ఘటనలు సంభవించి ప్రమాదాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్న రని అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా మండల అభివృద్ధి అధికారి ఎంపీ డీవోకు,గ్రామపంచాయతీ సెక్రటరీ కు ఆదేశాలు జారీ చేసి పశువుల సంచారా న్ని నివారించాలని ఆదే శాలు జారీ చేయగా మేజర్ గ్రామపంచాయతీ కార్యద ర్శి సెక్రటరీ తిరుపతి,కొంద రు యజమానులకు నోటీ సులు జారీ చేసిన యధా విధిగా పశువుల సంచారం కొనసాగుతుంది.ఇప్పటి కైనా జిల్లా అధికారులు



స్పందించి వాహన ప్రమా దాలు జరగకుండా నివా రించాలని విధంగా రోడ్డుపై సంచరిస్తున్న పశువులను బంజర్ దొడ్డిలో వేసి పశు వుల యజమానులపై పశు సంరక్షణ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి పశు వుల నివారించి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా,ఏలాంటి దుర్ఘ టన ప్రమాదాలు సంభవిం చకుండా గ్రామపంచాయతీ ఈవో సెక్రెటరీ చట్టరీత్య చర్యలు చేపట్టాలని జంతు వుల సంచారాన్ని నివారిం చాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

# అస్సలు సీసీ నా!స్నేహితుడే..సీసీ స్నేహితుడా?

**భర్త, కుటుంబ సభ్యుల్లో లేని మానవతా దృక్పథం స్నేహితుడిలో ఎలా వచ్చింది!**

**భర్తకు, భార్యకు, కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేనా**

**పిల్లలు అమ్మ ప్రేమకు దూరం అవుతున్నారా అస్సలు తల్లి కోసం పిల్లలు ఎంతలా ఏడుస్తున్నారా**

**స్నేహితుడే...అతి ముఖ్యమా...కనీసం నవమాసాలు కనిపెంచినా ...అభం శుభం తెలియని ఆ బిడ్డలపై ప్రేమ ఉందా లేదా**

**మమత అదృశ్యం పై, సీసీ పాత్ర పై ప్రజాజ్యోతి స్పెషల్ స్టోకాస్**

ఆసిఫాబాద్, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి)

భర్త,కుటుంబ సభ్యుల ప్రేమ కఠినమైందా!ఇది నిజమా?..సరే నవమాసాలు కనిపెంచినా పిల్లలా ప్రేమ ఏమైనట్లు?కట్టుకున్న భర్త కొట్టాడు,కుటుంబ సభ్యులు సైతం కొట్టారంటే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, పలువురు అనుమానిస్తున్నారు. చనిపోయేలా భర్త, కుటుంబ సభ్యులు కొట్టారని బాధితురాలు మమతా ఓ వీడియో విడుదల చేసింది. మానవతా దృక్పథంతో స్నేహితుడు తనను రక్షించడాని చెప్పుకొచ్చారు. స్నేహితుడి మానవతా దృక్పథం భర్తలో,కుటుంబ సభ్యుల్లో లేదని చెప్పకనే చెప్పింది.భార్య భర్తల మధ్య గొడవలు ఉంటే భార్య పుట్టింటికి వెళ్లి కష్టసుఖాలను చెప్పుకుని మళ్ళీ గొడవలు జరగ కుండా నచ్చజెప్పి పంపిస్తారు..ఇది ఏమైంది. ఇదేది లేక ఎవరో స్నేహితుడు కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగా తనలోనే మానవతా దృక్పథం ఎలా కనబడింది. భర్త,కుటుంబ సభ్యులు చనిపోయేలా కొడితే.. ఇద్దరు పిల్లలు అయ్యాకా కాస్తా పెద్దయ్యాక ఈ గొడవ లెందుకు.వారికి తల్లిదండ్రుల ప్రేమ ఇప్పుడు ఎవరు ఇస్తారు. అదృశ్యం ఆయిన మమతా కథ జిల్లాలో తీవ్రస్థాయిలో మలుపులు తిరుగుతోంది. అంతుచిక్కని రహస్యంగా కథలు అల్లుకుంటున్నాయి. అస్సలు సీసీ నా ...స్నేహితుడా... సీసీ స్నేహితుడా అనేది భర్తకు, కుటుంబ సభ్యులకు,ప్రజలకు క్లారిటీ లేకపోలేదు. ఆసిఫాబాద్ సఖీ సెంటర్ లో పనిచేస్తున్న ఉద్యోగి మమతా అదృశ్యం తీవ్రస్థాయిలో మలుపులు తిరుగుతోంది. తన భార్యను సీసీ రమణ కిడ్నాప్ చేయడని భర్త రమేష్ ఆరోపిస్తే.. భార్య మమతా దానికి సంబంధించిన వీడియోలో తనను ఎవరూ కిడ్నాప్ చేయలేదని,భర్త, కుటుంబ సభ్యులు చనిపోయేలా కొట్టడంతో ఇలాంటి ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు సహాయం కోసమని స్నేహితుడి ఫోన్ చేస్తే స్నేహితుడు తనపట్ల మానవతా దృక్పథంతో కాపాడి నాడని,భర్త, కుటుంబ సభ్యుల నుంచి ప్రాణహాని ఉందని, ఇంటికి తిరిగి రానని కరకండిగా ఇదే తన స్టేట్మెంట్ అని,వార్త పత్రికలలో, సోషల్ మీడియాలలో తనపై వస్తున్న ప్రచారాలు అవాస్తవమని వీడియో లో పేర్కొన్నారు.భర్త ఏమో ఇలా..సఖీ సెంటర్లో పనిచేస్తున్న తన భార్యను కలెక్టర్ వద్ద పనిచేస్తున్న సీసీ రమణ కిడ్నాప్ చేశాడని మమతా భర్త రమేష్ ఆరోపించాడు. మమతతో ఏళ్ల క్రితం పెళ్లయిందని,ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. రెబ్బెన పోలీస్టేషన్ లో సీసీ పై ఫిర్యాదు చేస్తే ఎవరు పట్టించుకోవడం లేదని ఆరోపించాడు.భార్య లేకపోతే రాకపోతే పిల్లలకు,తనకు చావే శరణ్యం అని మమత భర్త బాధితుడు రమేష్ ఓ వీడియో లో పేర్కొన్నారు. ఈవిధంగా భార్య భర్తలు వీడియో లను విడుదల చేశారు. అస్సలు కథ ఏంటని జిల్లాలో అంతులేని రహస్య శక్తుల్లా... కానరావడం లేదని జిల్లా ప్రజలు



ఉద్యోగుకె ఈ పరిస్థితులు ఏంటని నివ్వెర బోతున్నారు.ఇక ప్రజలకు న్యాయం ఎవరు చేస్తారని తమని తాము ప్రశ్నించుకుంటున్నారు.మరో సంచికలో మలుపులు తిరుగుతున్న మమత కథ, భర్త రమేష్ న్యాయ పోరాటం మీ ప్రజాజ్యోతిలో.

# అత్యంత భక్తి శ్రద్ధలతో జ్యేష్ఠ గౌరి పూజలు.

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 31 ,( ప్రజాజ్యోతి ).**

నిర్మల్ జిల్లా కేంద్రంలో స్థానిక ఇంద్రానగర్ కాలనీలో వైభవంగా భక్తిశ్రద్ధలతో జేష్ఠ గౌరీ పూజలు జరిగాయి ప్రతి సంవత్సరం



భాద్రపద మాసంలో పౌర్ణిమ కు ముందు మూడు రోజులు ఈ జేష్ఠ గౌరీ పూజలు జరపడం ఆనవాయితీ కావున నిర్మల్ పురోహితులు అయినా నాలం నాలం వెంకటరమణ ఇంటిలో జేష్ఠ గౌరీ వ్రతాలు భక్తిశ్రద్ధలతో జరిపారు ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ఈ వ్రతం నియమనిష్టలు గల వ్రతమని ఈ వ్రతంలో జేష్ఠ గౌరీ అమ్మవారి లను ఎంత భక్తితో ఆరాధిస్తే ఆ తల్లులు అంతా అనుగ్రహిస్తారని తెలిపారు ఈ వ్రతం వల్ల ప్రతి గృహంలో సౌభాగ్యం ఆయురారోగ్యాలు కలుగుతాయని ఆయన అన్నారు ఈ వ్రతంలో ముఖ్యంగా జ్యేష్ఠ గౌరీ కి సమర్పించే మంగళహారతులు ప్రధానమైనవి అని ఆయన పేర్కొన్నారు ఈ వ్రతం మొదటి రోజు అమ్మవారిని కూర్చోబెట్టడం రెండవ రోజు అమ్మవారి లను ఆరాధించడం మూడవరోజు అమ్మవారి స్వరూపంగా భావించి ముత్తైదువులకు పసుపు కుంకుమలు సమర్పించడం ఉంటుందని తెలియజేశారు ఈ వ్రతానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులయ్యారు



# జాసన్ రాయ్ బీభత్సం..

హండ్రెడ్ లీగ్ 2025 ఇప్పుడు చివరి రౌండ్‌కు చేరుకుంది. ఈ సీజన్‌లో చివరి మ్యాచ్ ఆగస్టు 31న జరుగుతుంది. అంతకుముందు, సదరన్ బ్రేవ్ వర్సెస్ వెల్ష్ ఫైర్ మధ్య జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో, ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు సహ యజమాని అయిన %+వీ=% గ్రూప్ జట్టు సదరన్ బ్రేవ్ విజయంతో ఈ లీగ్‌కు వీడ్కోలు పలికింది. ఇంగ్లాండ్ ఓపెనింగ్ బ్యాటర్ ఈ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో నిషేధించబడిన ఈ ఆటగాడు 11 బౌండరీలు కొట్టడం ద్వారా తన జట్టుకు అద్భుతమైన విజయాన్ని అందించాడు. ఈ సమయంలో, వెల్ష్ ఫైర్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ టామ్ కోహ్లర్ ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ కూడా జట్టుకు సహాయం చేయలేదు. గత కొన్ని సంవత్సరాలుగా ఇంగ్లాండ్ జట్టుకు దూరంగా ఉన్న బ్యాటర్ జాసన్ రాయ్, ది హండ్రెడ్ 2025 చివరి లీగ్ మ్యాచ్‌లో తుఫాన్ హాఫ్ సెంచరీ సాధించాడు. వెల్ష్ ఫైర్‌తో



జరిగిన మ్యాచ్‌లో కేవలం 39 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సర్లతో 70 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్ సహాయంతో, సదరన్ బ్రేవ్ 100 బంతుల్లో 7 వికెట్లకు 167 పరుగులు చేసింది. ఈ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడిన జాసన్ రాయ్ చేసిన తొలి అర్ధ సెంచరీ ఇది. అతనితో పాటు, లూయిస్ డు ప్లూయ్ 21 బంతుల్లో 30 పరుగులు చేశాడు. వెల్ష్ ఫైర్ తరపున డేవిడ్ పేన్, రిలే మెరెడిత్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. లక్ష్యాన్ని ఛేదించే సమయంలో వెల్ష్ ఫైర్ చాలా పేలవమైన ఆరంభాన్ని పొందింది.



# బౌలర్లు ఎవరైనా నాకు ఒక్కటే

## టీమ్‌ఇండియా సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ

టీమ్‌ఇండియా సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ సిక్స్?లు బాదడంలో చాలా స్పెషల్. బుల్లెట్లలా దూసుకొస్తున్న బంతులను సైతం రోహిత్ స్టాండ్స్?కు మళ్లించగలడు. ఇక బౌన్సర్?ను అతడు కొట్టే పుల్ షాట్?కు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. అందుకే అతడికి హిట్?మ్యాన్ అనే పేరుంది. అలా ఇంటర్నేషనల్ క్రికెట్?లో అత్యధిక సిక్సర్లు బాదిన లిస్ట్?లో రోహిత్ టాప్?లో ఉన్నాడు. తాజాగా రోహిత్ ఓ ప్రైవేట్ ఈవెంట్?లో పాల్గొన్నాడు. ఇందులో అతడికి ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. ఎవరి బౌలింగ్‌లో సిక్స్‌లు కొట్టేందుకు ఆసక్తి చూపిస్తారు? అని యాంకర్, రోహిత్ శర్మను ప్రశ్నించారు. దీనికి హిట్?మ్యాన్ ఏ బౌలర్ పేరును చెప్తాడు? ఎలా స్పందిస్తాడో అని ఆసక్తిగా చూశారు. కానీ, రోహిత్ ఆన్సర్ అత్యంత ఆసక్తిగా ఉండడం విశేషం. మరి అతడు ఏమన్నాడంటే?"నిజంగా చెబుతున్నా, నేను ప్రతీ బౌలర్ బౌలింగ్‌లో హిట్టింగ్ ఆడడానికి ఇష్టపడతాను. ప్రత్యేకంగా ఫలానా బౌలర్ అని ఏమీ లేదు. క్రీజ్‌లో నా మైండ్?సెట్ ఎప్పుడూ ఒకేలా ఉంటుంది. హిట్టింగ్ ఆడేందుకే ఇష్టపడతాను. నా ముందు ఎవరు ఉన్నారు? ఎవరు బౌలింగ్ చేస్తున్నారు? అనేది నేను అస్సలు పట్టించుకోను. ప్రతి మ్యాచ్‌లో ప్రతి బౌలర్‌పైనా ఎదురు దాడి చేసేందుకు ప్రయత్నిస్తాను" అని రోహిత్ రిప్లై ఇచ్చాడు. దీంతో ఆడిటోరియం అంత చప్పట్లతో మార్మోగిపోయింది.అలాగే మరో ఆసక్తికర ప్రశ్నకు కూడా రోహిత్ సమాధానమిచ్చాడు. 'టీమ్‌ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో మీరు సరదాగా, జోకులు వేసుకుని, నవ్వుకోవడానికి ఎవరి రూమ్?కు వెళ్తారు?' అని అడిగారు. దీనికి రోహిత్ "ఈ విషయంలో ఒకే వ్యక్తి కాదు. నేను అందరితో కలిసిపోతాను. కానీ నవ్వుకునేందుకు మాత్రం శిఖర్ ధావన్ చాలా ఫన్నీగా ఉంటాడు" అని చెప్పాడు. దీంతో రోహిత్–ధావన్ బాండింగ్ బాగుందని హిట్?మ్యాన్ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. అయితే 2013 నుంచి వన్డే ఫార్మాట్?లో కొన్నేళ్లపాటు రోహిత్– ధావన్ ఓపెనింగ్ చేశారు. ఈ జోడీ జట్టుకు అనేక శు భారంభాలు ఇచ్చింది.రోహిత్ ఇప్పటివరకు ఇంటర్నేషనల్ కెరీర్?లో 499 మ్యాచుల్లో 637 సిక్స్‌లు బాదాడు. టెస్టుల్లో 88, వన్డేల్లో 344, టీ20ల్లో 205 సిక్స్?లు ఉన్నాయి. ఇక ఐపీఎల్?లో 302 సిక్స్?లు ఉన్నాయి. ఇవి కాకుండా దేశవాళీలో గణాంకాలు కూడా అద్భుతంగా ఉన్నాయి. ఇక అంతర్జాతీయంగా అత్యధిక సిక్స్?లు బాదిన ప్లేయర్?గా రోహిత్ టాప్?లో ఉండగా, విండీస్ దిగ్గజం క్రిస్ గేల్ (553) రెండో స్థానంలో ఉన్నాడు.రోహిత్ శర్మ ప్రస్తుతం వన్డేల్లోనే ఆడుతున్నాడు. అయితే టీమ్‌ఇండియా తరపున చివరిసారిగా మార్చిలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్?లో ఆడాడు. ఆప్పట్నుంచి ఇంటర్నేషనల్ క్రికెట్?లో అతడు బరిలోకి దిగలేదు. ఇక అక్టోబర్?లో ఆస్ట్రేలియా పర్యటనకు రోహిత్ సిద్ధం అవుతున్నాడు. ఈ టూర్?లో భారత్ మూడు మ్యాచ్?ల వన్డే సిరీస్ ఆడనుంది. ఇందులో హిట్?మ్యాన్ బరిలో దిగే ఛాన్స్ ఉంది. అందుకే రోహిత్ ప్రస్తుతం ఫిట్?నెస్?పై దృష్టిపెట్టాడు.? ఈ నేపథ్యంలోనే సెప్టెంబర్ 13న బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్?కు వెళ్లనున్నాడు. అక్కడ ఫిట్?నెస్ టెస్టులో పాల్గొననున్నట్లు జాతీయ మీడియా కథనాల్లో వెల్లడించింది.

